# అనకాపల్లి జిల్లాలో భారీ చోరీ కేసు ఛేదన





- మునగపాకలో 4 రోజుల్లోనే కేసు పరిష్కారం
- పాత నేరస్తుడు అరెస్ట్
- రూ.30.39 లక్షల విలువైన 16.5 తులాల బంగారం స్వాధీనం

**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** మునగపాక మండలంలో జరిగిన భారీ గృహ చోరీ కేసును అనకాపల్లి జిల్లా పోలీసులు కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సందర్భంగా మునగపాక మండలం గంతవానిపాలెంకు చెందిన కరణం ఉమావతి తన ఇంటికి తాళం వేసి వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోని బీరువాను పగులగొట్టి 17.5 తులాల బంగారం అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మునగపాక పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.55/2026గా కేసు నమోదు చేశారు.

ప్రత్యేక దర్యాప్తు -- వేగవంతమైన చర్యలు..

పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అనుమానితులపై గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీ విశ్లేషణతో ఫిబ్రవరి 19 రాత్రి కొక్కిరపల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడు -- పాత నేర చరిత్ర..

అరెస్ట్ అయిన నిందితుడు కోన రాజేష్ (23), అనకాపల్లి టౌన్‌కు చెందినవాడు. ఇతను పాత నేరస్తుడు (రీపీట్ ఆఫెండర్)గా గుర్తించారు. గతంలోనూ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో గృహ చోరీ కేసులు నమోదయ్యాయి (క్రైమ్ నెం.154/2025, క్రైమ్ నెం.141/2025).

నిందితుడి వద్ద నుండి 16.5 తులాలు (సుమారు 192.3 గ్రాములు) బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ.30,39,000గా అంచనా వేశారు.

జిల్లా పోలీసుల ప్రగతి గణాంకాలు ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

2024: 46 శాతం కేసుల్లో డిటెక్షన్, 60శాతం ఆస్తి రికవరీ,
2025: 59శాతం కేసుల్లో డిటెక్షన్, 63శాతం ఆస్తి రికవరీ, 2026 ఇప్పటివరకు నమోదైన రెండు ప్రధాన కేసుల్లో 100శాతం డిటెక్షన్, 100శాతం ఆస్తి రికవరీ

జిల్లా పోలీస్ సిబ్బంది సమన్వయంతో, సాంకేతిక ఆధారాల వినియోగంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఎస్పీ పేర్కొన్నారు.

ప్రజలకు పోలీసులు సూచనలు..

ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లే సమయంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలను వినియోగించుకోవాలి. ఇళ్ల వద్ద మరియు వీధుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

భారీ మొత్తంలో నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లను ఉపయోగించడం మంచిది.

అధికారులకు అభినందనలు..

కేసును వేగంగా ఛేదించిన పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజయరావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ టి.విజయ, ఐటీ కోర్ సిబ్బంది మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయం, అనకాపల్లి తెలిపిన వివరాల ప్రకారం, నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయం, వేగవంతమైన దర్యాప్తు కీలక పాత్ర పోషిస్తున్నాయని స్పష్టం చేశారు.

## అనకాపల్లి జిల్లాలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

14 మంది అరెస్ట్ -- నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం



**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో బుచ్చయ్యపేట పరిధిలో ఆర్గనైజ్డ్ పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 14 మందిని అరెస్ట్ చేసి నగదు, కార్లు, ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు పర్యవేక్షణలో బుచ్చయ్యపేట ఎస్సై ఎ.శ్రీనివాసరావు మరియు సిబ్బంది ఈరోజు తెల్లవారుజామున వ్యూహాత్మకంగా దాడి చేపట్టారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఢైపురం గ్రామ శివారులో ఉన్న 'సిరివనం లే-అవుట్' వద్ద కొందరు పెద్ద ఎత్తున నగదు పణంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. సమాచారం ఆధారంగా ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు 14 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు..

నగదు రూ.5,600లు, కార్లు 3, బ్రెజా, మారుతి స్విఫ్ట్, స్కోడా, ద్విచక్ర వాహనాలు 2, పల్సర్ బైక్, స్కూటీ, మొబైల్ ఫోన్లు 14, పేకాట ముక్కలు 52, అరెస్టయిన వారిలో 11 మంది పాత నేరస్థులుగా పోలీసులు గుర్తించారు. వీరిపై గతంలో విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది. వృత్తిపరంగా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఆర్గనైజ్డ్ క్రైమ్ లేదా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు గమనిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రాధ కృష్ణుల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

- గతుమలడ గ్రామంలో 26వ తేదీన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం
- కూడ మత్స్యరాజు సుందరమ్మ దంపతులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 20.**మండలంలో గల పెదగూడ పంచాయతీ గత్తుమలడ గ్రామంలో రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్టకు కూడ మత్యారాజు సుందరమ్మ దంపతుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 26వ తేదీన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని, ఇటువంటి కార్యక్రమాలు ఆలయ నిర్మాణం చేయటం విగ్రహ ప్రతిష్ట చేయడం అదృష్టంగా భావించు కుంటున్నామన్నారు. అనంతరం వైసిపి నేత దాసు మాట్లాడుతూ.. మా తల్లిదండ్రులు రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్ట చేయాలని, ఆలయం నిర్మించుకోవాలని ఎన్నో రోజులుగా అనుకుంటున్నారని అయితే నేడు ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కే బాలన్న, నాయికం ఆనంద్ రావు, ఒలుగు అర్జున్, నిక్కుల శ్యాంసుందర్రావు, వెంకట్ లక్ష్మి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జెర్రెల గ్రామంలో భూ సమస్య పరిష్కారం, రాష్ట్ర కార్యక్రమాల అవగాహన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 20:** గూడెం కొత్తవీధి మండలంలోని జెర్రెల గ్రామంలో భూసంబంధిత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ, మండల సర్వేయర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్,విఆర్ఓ, గ్రామ సర్వేయర్‌లతో కలిసి ఎంక్వయిరీ నిర్వహించినట్లు తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలిపారు.ఈ ప్రక్రియలో, గ్రామ పెద్దలు, అర్జీదారులు, ప్రతివాది సహకారంతో రెండు ముఖ్యమైన అర్జీలను పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాక, గ్రామస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రేషన్ పంపిణీ, పిజిఆర్ఎస్ (మీ కోసం), భూ పట్టాలు జారీ, సర్వే దరఖాస్తులపై ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ సేకరణకు సంబంధించిన అవగాహన కూడా కల్పించబడింది.వంచుల, మొండిగెడ్డ, దామనపల్లి, రింతాడ గ్రామాలలో సంబంధిత వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు స్థానికుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా స్థానికులు ప్రభుత్వ పథకాల, భూ సమస్య పరిష్కార పద్ధతులపై స్పష్టమైన సమాచారం పొందారని అధికారులు తెలిపారు.

## పార్టీ సిద్ధాంతాలు కు కట్టుబడి ఉండాలని పిలుపు ఇచ్చిన మాజీ గ్రందాలయ చైర్మన్





**ఆనందపురం, పెన్ పవర్,పిబ్రవరి 20:**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పిలుపుతో మాజీ గ్రందాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు ఆధ్వర్యంలో శుక్ర వారం నాడు "గొట్టిపిల్లి పంచాయతీ వైసిపి పార్టీ కమిటీ నియామకాలు" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ఇల్లాపు వెంకట్ జగన్ అధ్యక్షత వహించారు.కార్యక్రమం లో భాగంగా మణి శంకర్ నాయుడు మాట్లాడుతూ కాంగ్రేసు పార్టీ కి రాజీనామా చేసి వైసిపి పార్టీ 2011 వ సం లో సంస్థాగతం గా జగన్ మోహన్ రెడ్డి వైసిపి పార్టీ స్థాపించి పార్టీ నిర్మాణ క్రమములో భాగంగా పలు రకాల అనుబంధ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీలలో రాష్ట్ర స్థాయి నుంచి చూసుకుంటే అన్నింటి కంటే అత్యంత కీలకమైన స్థాయి గ్రామ కమిటీ అని అన్నారు.పార్టీ బలోపేతం దృష్టిలో ఉంచుకుని రాబోయే ఎన్నికల్లో గెలుపే కీలకంగా మారాలని ఉద్దేశంతో అహర్నిశలు కష్టపడి పని చేసే వారికే ప్రాధాన్యత ఇస్తూ మన గొట్టిపల్లి పంచాయతీ లో కమిటీలు వేయడం జరిగింది అని మాజీ గ్రందాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు అన్నారు.అనంతరం యంపిపి ప్రతినిది మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ దేశానికి సైనికుడు సమాజానికి పోలీసు ఎటువంటి వారో పార్టీ కోసం కమిటీ లలో నియమించబడిన వారు అటువంటి వారే అని అన్నారు.పదవి ని అలంకారం గా కాకుండా బాధ్యత గా పరిగణిస్తూ కష్టపడి పని ప్రతీ ఒక్కరికీ పిలుపు ఇచ్చారు.కమిటీ నియామక ప్రతులను మండల వర్కింగ్ కమిటీ అద్యుక్షులు (యంపిపి ప్రతినిది) మజ్జి వెంకట్రావు కి అందించడం చేసారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గంటా జగదీశ్వర్రావు,యంపిటిసి దొంతల కనకరాజు, విశాఖ జిల్లా యువజన విభాగం మాజీ ప్రదాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్,ఉప సర్పంచ్ బుత్తల రమణ,మాజీ ఉప సర్పంచ్ దొంతల రామారావు,సీనియర్ నాయకులు చిప్పాడ శ్రీనివాసరావు,కేశన నగెష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు గ్రామాల్లో ఎక్సైజ్ దాడులు.

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఒడిస్సా ఎక్సైజ్ పోలీసుల తో సంయుక్త దాడులు.





**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 20 పెన్ పవర్.**

నవోదయం 2.0 కార్యక్రమం అమలు లో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశములు మేరకు ఎ.సంతోష్ ఎ.ఈ.ఎస్ పార్వతీపురం మన్యం వారి ఆధ్వర్యం లో శుక్రవారం నాడు దాడులు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.ఆంధ్రా-ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో సులువా,వనిజ,మరియుబోర్ వలస గ్రామాల్లో
ఒడిస్సా ఎక్సైజ్ శాఖ తో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు ఈ క్రమంలోనాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 16,600 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని మరియు రవాణా కు సిద్ధంగా ఉంచిన 850 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.సరిహద్దుల్లో నిరంతరం నిఘ పెడుతున్నామని ఈ క్రమంలో నాటు సార తయారి రవాణా మరియు అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు చేసేందుకు 6302936599 కు ఫోన్ నెంబర్ కు ప్రియదు చేయలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ దాడుల్లో కురుపాం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు,పార్వతీపురం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వివిఎస్ శేఖర్ బాబు,పాలకొండ,సాలూరు బోర్డర్ మొబైల్ పార్టీ
రాజాం,చీపురుపల్లి,ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది,విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ఐ రాజేశ్వరి,కురుపాం స్టేషన్ ఎస్సై జె.రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణబాబు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** స్థానిక పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శ్రీహరిపురం 58, 59, 60వ వార్డుల్లో సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సకాలంలో చికిత్స అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీలకు అతీతంగా, కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. బుద్ధ రవికుమార్‌కు రూ.26,997లు, పిలక విజయలక్ష్మికి రూ.53,284లు, సిగతపు శివచంద్రరావుకు రూ.1,00,146/- మంజూరు చేయబడింది. లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో సాగింది.

## చోందోర్మా కుటుంబాన్ని పరామర్శ

**అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ మాజీ సెక్రటరీ, దారెలా మాజీ ఎంపీటీసీ పాంగి శాస్త్రిబాబు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 20.**మండలంలోని దారెల పంచాయతీ, వరండపుట్ గ్రామానికి చెందిన కోడ దొందో సతీమణి కోడ చోందోర్మా గురువారం హఠాత్మరణం చెందిందని, విషయం తెలుసుకొని గ్రామంలో వెళ్లి కుటుంబాన్ని పరామర్శించినట్లు మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, దారెలా మాజీ ఎంపీటీసీ పాంగి శాస్త్రిబాబు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వరండపుట్ గ్రామానికి వెళ్లి చోన్ద్రోమ్మ కుటుంబానికి పరామర్శించి, బంధువులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఐటిడిపి అధ్యక్షులు కూడ సుబ్రహ్మణ్యం, దారెలా పంచాయతీ పిసా అధ్యక్షులు ఎస్ మురళి, దారెలా వార్డుమెంబెర్ పి మన్మధరవు, వార్డ్ మెంబర్ లోలిత్, బుద్ర, సుబ్బారావు, దొంబు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com